ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 219 | గురువారం 14 మే 2026 | పేజీలు -6 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

బంగారం, వెండిలపై
సుంకం పెంపు
6నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం

న్యూఢిల్లీ (తెలుగోడు), మే 13 :
బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే 2లో

పుదుచ్చేరి సిఎంగా
రంగస్వామి
ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజరు..
ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని..

పుదుచ్చేరి (తెలుగోడు), మే 13 :
కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ 2లో

ఖర్చు తగ్గాలి

- పశ్చిమాసియా యుద్ధంతో దేశంపై ఆర్థిక భారం...
- "నమో" పొదుపు చర్యలు పాటించాలి..
- పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గిస్తే విదేశీ మారకద్రవ్యం ఆదా ..
- ప్రభుత్వ వ్యవస్థలోనూ ఖర్చుల నియంత్రణకు చర్యలు..
- కాన్వాయ్‌లు, భద్రతా ఏర్పాట్లలో తగ్గింపు అవసరం...
- విదేశీ పర్యటనలకు బదులు దేశీయ పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహిద్దాం...
- బంగారం కొనుగోళ్లు తగ్గించుకోవాలన్న పిఎం మాటలు పాటించాలన్న సిఎం..

అమరావతి (తెలుగోడు), మే 13 :
పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన పొదుపు సూచనలపై స్పందించిన సీఎం, ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. నిడమర్రులో బుధవారం పర్యటించిన చంద్రబాబు కిమ్స్ ఆస్పత్రికి భూమిపూజ చేశారు. అలాగే బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అమలాపురం ఎంపీ హరీశ్ బాలయోగి, మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రకటించిన ఎనిమిది పొదుపు సూచనలను ప్రజలంతా తప్పనిసరిగా పాటించాలని కోరారు. మరో రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున కూడా ఈ అంశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు. తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను అందరూ కలిసికట్టుగా అధిగమించాలని దిశానిర్దేశం చేశారు. పెట్రోలు, డీజిల్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయవచ్చని సీఎం చెప్పారు. వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రస్తుతం వాస్తవ పరిస్థితిగా మారుతోందని, భవిష్యత్తులో ఇంటి నుంచే ప్రపంచవ్యాప్తంగా పని చేసే పరిస్థితులు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ విధానాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలోనూ ఈ తరహా విధానాలను 2లో

అమలుదిశగా "నమో"
పొదుపు మంత్రం
- కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను తగ్గించిన ప్రధాని..
- అదేబాటలో హోంమంత్రి అమిత్ షా..
- పలు రాష్ట్రాల సిఎంలు కూడా పొదుపుబాట..

న్యూఢిల్లీ (తెలుగోడు), మే 13 :
పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా గత కొంతకాలంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. చమురు దిగుమతులపై ఆధారపడ్డ అనేక దేశాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారతీయులు కూడా వృథా ఖర్చులు తగ్గించుకుని పొదుపు చర్యలను చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా 2లో

ఆకాశాన్నంటనున్న
పెట్రోల్,డీజిల్ ధర
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం...
- పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం...
- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు...

న్యూఢిల్లీ (తెలుగోడు), మే 13 :
పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధరలు పెంచక తప్పదనిరిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చన్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఎఓఈ) నిర్వహించిన 2లో

విశ్వాస పరీక్షలో
నెగ్గిన విజయ్
తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు
ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సిఎం విజయ్

చెన్నై (తెలుగోడు), మే 13 :
తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ 2లో

నేడు ఏపి
కేబినెట్ భేటీ
పలు కీలక అంశాలపై చర్చ

అమరావతి (తెలుగోడు), మే 13 :
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం కేబినెట్ భేటీ జరగనుంది. ఉదయం 10:30 గంటలకు ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం కానుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పొదుపు పిలుపు, చర్యలపై సీఎం, మంత్రులు ప్రత్యేకంగా చర్చించనున్నారు. అనంతరం దీనిపై అధికారులు, మంత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు 2లో

అమరావతితో పాటే
విశాఖ అభివృద్ధి
- విశాఖకు ఇప్పటికే అనేక సంస్థలు రాక..
- టెక్నాలజీ హబ్‌గా రాయలసీమ..
- కిమ్స్ ఆసుపత్రి శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

అమరావతి (తెలుగోడు), మే 13 :
అభివృద్ధి విషయంలో ఒక్క అమరావతిపైనే శ్రద్ధ పెట్టట్లేదని.. విశాఖనూ విశ్వనగరంగా చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖను ఐటి పరంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే అనేక ప్రాజెక్టులు అక్కడ వచ్చాయని అన్నారు. రాజధాని ప్రాంతంలో కిమ్స్ ఆసుపత్రి, వైద్య విశ్వవిద్యాలయం నిర్మాణానికి బుధవారం సీఎం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'రాయలసీమను రతనాల సీమగా మారుస్తున్నాం. ఆ ప్రాంతానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ఏరో స్పేస్ హబ్‌గా అనంతపురం మారబోతోంది. రాయలసీమ 'టెక్నాలజీ హబ్'గా తయారవుతోంది. తిరుపతిలో ఏరో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు కాబోతున్నాయి. శ్రీసిటీ.. ఇండస్ట్రియల్ హబ్‌గా తయారైందని వివరించారు. ఇకపోతే కిమ్స్ అధినేత భాస్కర్‌రావు ఒక విజన్ ఇచ్చారు. 2027 మే 13న కిమ్స్ ఆసుపత్రిని ప్రారంభిస్తాం అన్నారు. 2028 ఆగస్టు 15 కంటే ముందే విశాఖలో గూగుల్ తన కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. 2028 డిసెంబరులోపు ఫేజ్-1 పూర్తి చేయాలని ఆర్సెలార్ మిత్తల్‌కు ఆదేశాలు ఇచ్చాం. 2లో

దుబారా ఖర్చులతో రాష్ట్రం
అతలాకుతలం
- అధికారులు, మంత్రులు కూడా ఖర్చులు తగ్గించాలి
- రాజధాని పేరుతో వసూలు చేసిన బంగారం, డబ్బు లెక్కలు చెప్పాలి
- అమరావతి ఖర్చులపై శైలజానాథ్ తీవ్ర విమర్శలు

తాడేపల్లి (తెలుగోడు), మే 13 :
రాష్ట్రంలో దుబారా ఖర్చులతో ఆర్థిక పరిస్థితి అతలాకుతలమవుతోందని, దీనిపై చర్చించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిలో సాధారణ ప్రజలు నివసించే పరిస్థితి లేదని విమర్శించారు. పార్లమెంటు భవనం, తెలంగాణ సచివాలయానికి కూడా లేని స్థాయిలో అమరావతిలో ఖర్చులు చేస్తున్నారని ఆరోపించారు. అడుగుకు రూ.16 వేలు ఖర్చు చేయడం దుబారా కాదా అని ప్రశ్నించారు. రూ.20 కోట్లతో పూర్తి అయ్యే రోడ్డును రూ.100 కోట్లతో నిర్మించడం చంద్రబాబుకే సాధ్యమని విమర్శించారు. అమరావతిలో పెడుతున్న భారీ ఖర్చులు చూసి రాయలసీమ ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అమరావతిలో అద్దాల నిర్మాణాలకే రూ.2,700 కోట్లు, నీళ్లు ఎత్తిపోతలకు రూ.800 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. రాజధానిలో 2లో

ఆక్వా రైతులను ఆదుకోవాలని
సిఎం లేఖ
రొయ్యల ఫీడ్ ధరల పెరుగుదలపై ఆందోళన..
కేంద్ర జోక్యం కోరిన ముఖ్యమంత్రి

అమరావతి (తెలుగోడు), మే 13 :
రాష్ట్రంలోని ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు భారీగా పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రికి లేఖ రాశారు. ఫీడ్ ధరల 2లో

సిఎం, కేంద్రమంత్రి రాకపై
భారీ భద్రత
- జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం..
- విమానాశ్రయం నుంచి సభా ప్రాంగణం వరకు ప్రత్యేక బందోబస్తు..
- కాన్వాయ్ మార్గాలపై ముందస్తు పరిశీలనకు ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాలు..

తాడేపల్లి (తెలుగోడు), మే 13 :
ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పుట్టపర్తి పర్యటనకు రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు చర్యలపై బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో సెక్టార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో అమలు చేయాల్సిన భద్రతా చర్యలు, ముఖ్యమంత్రి కేంద్ర మంత్రుల కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సభా ప్రాంగణంలో ఏర్పాటు చేయాల్సిన 2లో

నీట్ లీక్‌లో సీబిఐ
దూకుడు
- దేశంలో ఏకకాలంలో సోదాలు..
- లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను పట్టుకునేందుకు తీవ్ర కృషి..
- ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ప్రకటన..

న్యూ ఢిల్లీ (తెలుగోడు), మే 13 :
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీబీఐ 2లో

ఖర్చు తగ్గాలి

(మొదటి పేజి (తరువాయి))

అమలు చేసే పరిస్థితులు వస్తాయని, దేశం మొత్తం దుబారాను తగ్గించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లడం ప్రస్తుతం ఒక ఫ్యాషన్‌లా మారిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజాప్రతినిధులు కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. సెక్యూరిటీ వ్యవస్థను కూడా అవసరానికి తగ్గట్టుగా కుదించుకోవాలని అభిప్రాయపడ్డారు. విదేశీ పర్యటనలను తగ్గించుకోవాలని ప్రధానమంత్రి సూచించారని, దీనిని కూడా అందరూ పాటించాలని కోరారు. మన దేశంలోనే మంచి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ప్రజలు విదేశాలకు వెళ్లడం కంటే దేశీయ పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని సూచించారు.'నా దేశం-నా బాధ్యత' అనే ఆలోచనతో ప్రజలంతా ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. బంగారం కొనుగోళ్లను కూడా తగ్గించాలని ప్రధానమంత్రి చెప్పారని ప్రస్తావించారు. దీనిపైనా ప్రజలు ఆలోచించాలని సూచించారు. మరో రెండు రోజుల్లో ఈ అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వ తరపున స్పష్టమైన ప్రకటన చేస్తామని సీఎం వెల్లడించారు.

నేడు ఏపి కేబినెట్ భేటి

(మొదటి పేజీ (తరువాయి))

చేసే అవకాశం కనిపిస్తోంది. ఏపీలోని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంశంపైనా మంత్రిమండలిలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. 17వ ఎస్ఐపీబీ ఆమోదించిన పలు అంశాలపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు. మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 2,01,023 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. విశాఖలో రూ. 1 లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. సత్యసాయి జిల్లాలో రూ. 51 వేల కోట్లతో సోలార్ పవర్ ఎ÷-లాంట్‌కు ఆమోదం ఇవ్వనుంది. కడపలో రూ. 12 వేల కోట్లతో అదానీ గ్రూప్ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేయనుంది. తిరుపతిలో రూ. 2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహన తయారీ పరిశ్రమకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. పలు కీలక సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి ఆమోదం తెలపనుంది.

దుబారా ఖర్చులతో రాష్ట్రం అతలాకుతలం

(మొదటి పేజీ (తరువాయి))

జరుగుతున్న అవినీతి, దుబారాను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్ర సచివాలయ నిర్మాణాలను కూడా తాత్కాలికంగా నిలిపివేశారని, అమరావతి నిర్మాణాలపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు. ముందుగా మొక్కజొన్న రైతులకు బకాయిలు చెల్లించాలని, ప్రజల డబ్బును రైతుల కోసం వినియోగించాలని అన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్ల ప్రయాణాలను తగ్గించాలని సూచించారు. అధికారులు, మంత్రులు కూడా దుబారా ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు. రాజధాని పేరుతో వసూలు చేసిన బంగారం, డబ్బుల లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఇవ్వాల్సిన సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ఈవెంట్‌లా నిర్వహిస్తూ అదనపు ఖర్చులు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన ప్రాజెక్టులను మళ్లీ మళ్లీ ప్రారంభించడం కూడా దుబారానేనని అన్నారు. ప్రభుత్వం ప్రచారాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పాలనపై ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. రాయలసీమకు వర్షపు నీటిని తరలిస్తామంటూ చేస్తున్న ప్రకటనలు ప్రజలను మభ్యపెట్టడానికేనని ఆరోపించారు.

నీట్‌ను పూర్తిగా రద్దు చేయాలి

తమిళనాడు సిఎం విజయ్ డిమాండ్

చెన్నై, (తెలుగోడు), మే 13:

దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే 'జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీ'ని (నీట్-యూజీ) మొత్తానికే రద్దు చేయాలని తమిళనాడు సీఎం విజయ్ డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ కావడం, పరీక్ష రద్దు వంటివి.. వ్యవస్థాగత లోపాలకు నిదర్శనమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మొదటినుంచి నీట్‌ను తమిళనాడు వ్యతిరేకించిన అంశాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ పరీక్షతో గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలలు, తమిళ మాధ్యమానికి చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లను భర్తీ చేసేందుకు రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి సీఎం విజయ్ విజ్ఞప్తి చేశారు. నీట్ రద్దు చేయడం ద్వారా రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు.

విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

(మొదటి పేజి (తరువాయి))

ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరపున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది' అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి గా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది. అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబల్ వర్గం నేత వేలుమణి స్పష్టంచేశారు. ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వడం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోంది' అని ఉదయనిధి విమర్శించారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకూ డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసాగించాలని కూడా డిమాండ్ చేశారు. అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండుచోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, భాజపా 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 చోట విజయం సాధించాయి.

నీట్ లీక్‌లో సిబిఐ దూకుడు

(మొదటి పేజి (తరువాయి))

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు. సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్ర లోని నాసిక్ ప్రాంతానికి చెందినవారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గడ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు బుధవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరిం చినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండగానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ మీడియా కమ్యూనికేషన్‌లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు. బుధవారం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు సహా పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. దిల్లీలోని 'జాతీయ పరీక్షల సంస్థ' (ఎన్‌టీఏ) ప్రధాన కార్యాలయాన్నీ సందర్శించి.. రద్దయిన పరీక్షకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను సేకరించింది. ఈ పరీక్షా ప్రక్రియలో పాలుపంచుకున్న అధికారులతో సీబీఐ బృందం మాట్లాడినట్లు అధికారులు తెలిపారు. ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో.. ఈ నెల 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసిన విషయం తెలిసిందే.

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

- సత్యసాయి జిల్లాకు తక్కువ నిధులు కేటాయించారని ఆగ్రహం..
- గత ప్రభుత్వ పథకాలు కొనసాగించాలని విజ్ఞప్తి..
- చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన...
- రైతాంగాన్ని మోసం చేస్తున్నారని ఆవుటాల రమణారెడ్డి విమర్శ..

పుట్టపర్తి (తెలుగోడు), మే 13:

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ అన్నదాతలకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. గత రెండేళ్లుగా రైతులకు ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, వ్యవసాయ రుణాలు, పంటల బీమా, వరద నష్ట పరిహారం, ఎరువులు, విత్తనాల పంపిణీ, గిట్టుబాటు ధరలు, కొనుగోలు కేంద్రాలు, ధరల స్థిరీకరణ నిధి వంటి అంశాల్లో తీవ్ర నిరాశ ఎదురవుతోందన్నారు. సబ్సిడీపై ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, స్ప్రేయర్లు వంటి పరికరాల పంపిణీ నిలిచిపోవడంతో రైతుల్లో ఆందోళన పెరిగిందన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న మూడు సంవత్సరాల ఈ-క్రాప్ బుకింగ్, లాటరీ విధానం, ఇన్‌చార్జి మంత్రి అనుమతి వంటి నిబంధనలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. లాటరీ విధానం పేరుతో రైతుల అదృష్టాన్ని పరీక్షిస్తున్నారని, మంత్రి అనుమతి పేరుతో కూటమి పార్టీలకు చెందిన వారికే ప్రయోజనం కల్పిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి పంచాయతీ స్థాయిలో రైతు భరోసా కేంద్రాల ద్వారా కస్టమ్ హైరింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి చిన్న, సన్నకారు రైతులకు తక్కువ ఖర్చుతో వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉంచారని గుర్తు చేశారు. ట్రాక్టర్లు, పనిముట్లపై 40 శాతం సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయం కల్పించి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి రైతులకు మేలు జరిగేలా వ్యవస్థ నడిచిందన్నారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అనేక నిబంధనలు పెట్టి సత్యసాయి జిల్లాకు కేవలం నాలుగు కోట్ల ఒక లక్ష రూపాయలు మాత్రమే మంజూరు చేసి రైతాంగానికి అన్యాయం చేస్తోందన్నారు. రాయలసీమ జిల్లాలతో పోలిస్తే సత్యసాయి జిల్లాకు అత్యల్ప నిధులు కేటాయించడం వివక్షకు నిదర్శనమని మండిపడ్డారు. జిల్లా ప్రజాప్రతినిధులు వ్యవసాయ రంగానికి భారీ పథకాలు తెస్తామని చెప్పి కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారని విమర్శించారు. ముఖ్యంగా పండ్ల తోటల అభివృద్ధిపై ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేదన్నారు. ఇప్పటికైనా మేలుకొని గత ప్రభుత్వ హయాంలో అమలైన రైతు సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని ఆవుటాల రమణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఉచిత స్వయం ఉపాధి శిక్షణ

- శ్రీ సత్యసాయి జిల్లాలో దరఖాస్తుల ఆహ్వానం
- పురుషులు, మహిళలకు ప్రత్యేక కోర్సులు
- శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యం



పుట్టపర్తి (తెలుగోడు), మే 13:

ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో వివిధ ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణలకు శ్రీ సత్యసాయి జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత అర్హులని, 19 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగి ఉండటంతో పాటు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు. శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని, శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందదలచిన వారు నిర్దిష్ట దరఖాస్తు ఫారమ్‌ను పూరించి సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తులో అభ్యర్థి పేరు, కుటుంబ వివరాలు, విద్యార్హతలు, వృత్తి ఆసక్తులు, బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు, బ్యాంక్ పాస్‌బుక్ ప్రతులు, ఫోటోలు వంటి పత్రాలను జతచేయాలని సూచించారు. సంస్థ ఆధ్వర్యంలో రెండు చక్రాల వాహనాల మరమ్మతు శిక్షణ, సెల్‌ఫోన్ మరమ్మతులు, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, విద్యుత్ మోటార్ వైండింగ్, ప్లంబింగ్, శానిటరీ, పంపుసెట్ మరమ్మతులు, టైలరింగ్, దుస్తుల రూపకల్పన, కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, సర్వీసింగ్ వంటి పురుషుల శిక్షణ కోర్సులు నిర్వహించనున్నారు. అదేవిధంగా మహిళల కోసం టైలరింగ్, దుస్తుల రూపకల్పన, బ్యూటీ పార్లర్ నిర్వహణ, పెళ్లికూతురు మేకప్, మెహందీ వర్క్, జనపనార సంచుల తయారీ, కాగిత సంచుల తయారీ, మసాలా పొడుల తయారీ, అగరబత్తుల తయారీ, క్రొవ్వొత్తుల తయారీ, కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్, పచ్చళ్ల తయారీ వంటి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కోర్సుల వ్యవధి 12 రోజుల నుంచి 38 రోజుల వరకు ఉండనుందని వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ, శిక్షణ తేదీలు, ఇతర వివరాల కోసం 97050 91727, 93914 86269, 89777 18982, 08555-286427 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

అమలు దిశగా "నమో" పొదుపు మంత్రం

(మొదటి పేజీ (తరువాయి))

భాగంగా ప్రధాని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రధాని తన కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను సగానికి తగ్గించాలని ఆదేశించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అంతేకాకుండా, విద్యుత్ కార్ల వినియోగాన్ని పెంచాలని కూడా ప్రధాని సూచించినట్టు తెలుస్తోంది. మీడియా కథనాల ప్రకారం, కాన్వాయ్‌లోని కార్ల సంఖ్యను 50 శాతం మేర తగ్గించాలని ప్రధాని భద్రత దళం స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్‌కు (ఎస్‌పీజీ) ఆదేశాలు అందాయి. భద్రతా ప్రోటోకాల్ పాటిస్తూనే పొదుపు చర్యలు చేపట్టాలని ఎస్‌పీజీకి సూచనలు వెళ్లినట్టు సమాచారం. ఈ దిశగా ఎస్‌పీజీ కార్యాచరణ మొదలెట్టినట్టు కూడా తెలుస్తోంది. తన కాన్వాయ్‌లో విద్యుత్ కార్ల సంఖ్యను పెంచేందుకు కూడా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ సూచించినట్టు తెలుస్తోంది. ఇందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న కార్లనే వినియోగించాలని, కొత్తవి కొనవద్దని కూడా ప్రధాని స్పష్టం చేసినట్టు సమాచారం. ఇకపోతే హోంమంత్రి అమిత్ షా కూడా తన కాన్వాయ్‌లో వాహనాలను తగ్గించుకున్నట్లు వెల్లడించారు. ఇప్పుడున్న కాన్వాయ్‌లో దాదాపు సగం వరకు తగ్గించారని సమాచారం. ఇతర ప్రభుత్వ శాఖలు కూడా ఈ తరహా పొదుపు చర్యలకు సమాయత్తం అవుతున్నట్టు తెలుస్తోంది. ఇంధన పొదుపు కోసం ఏయే చర్యలు తీసుకోవాలనే దానిపై పలు శాఖలు సమీక్షలు జరుపుతున్నాయి. ఇక మధ్యప్రదేశ్, రాజస్థాన్ సీఎంల కాన్వాయ్ కుదింపునకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం.

ఆకాశాన్నంటనున్న పెట్రోల్, డీజిల్ ధర

(మొదటి పేజీ (తరువాయి))

కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదారుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంతకాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

బంగారం, వెండిలపై సుంకం పెంపు

(మొదటి పేజీ (తరువాయి))

రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్‌టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి. ఫలితంగా ఏప్రిల్‌లో దిగుమతులు 30 ఏళ్ల నాటి కనిష్ఠాన్ని తాకాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునేందుకు దేశ ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఆదివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి

(మొదటి పేజీ (తరువాయి))

కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్. రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్. రంగస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

అమరావతితోపాటే విశాఖ అభివృద్ధి

(మొదటి పేజీ (తరువాయి))

ఎలాంటి అనుమతులు కావాలన్నా త్వరగా ఇస్తాం. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తాం. వైద్యులు కూడా ఏఐని నేర్చుకుంటున్నారు. లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేదే మా ప్రభుత్వ ఆలోచన. ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి. డిసెంబరు నాటికి భారత్‌లో క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాగా అమరావతి అవుతుందని చంద్రబాబు అన్నారు. విదేశాలపై ఆధారపడకుండా గ్రీన్ ఎనర్జీని మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేసుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నాం. ప్రతి పొలంలో, ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్ లాంటి విద్యుదుత్పత్తి కేంద్రాలు తీసుకొస్తాం. పశ్చిమాసియా యుద్ధం వల్ల పెట్రోల్, గ్యాస్, డీజిల్ కొరత వచ్చింది. భవిష్యత్తులో వర్క్‌ఫ్రమ్ హోం వస్తుంది.. ప్రభుత్వంలో కూడా తీసుకొస్తాం. 10 కార్లతో కాన్వాయ్‌గా రావడం ఫ్యాషనైంది.. సెక్యూరిటీ అర్థవంతంగా ఉండాలి. హాలిడే వస్తే విదేశాలకు వెళ్తున్నారు. మంచి పర్యాటక ప్రదేశాలు మన దేశంలోనే ఉన్నాయి. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుందని సీఎం అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిఎం, కేంద్రమంత్రి రాకపై భారీ భద్రత

(మొదటి పేజీ (తరువాయి))

భద్రతా వలయాలపై అధికారులకు ఎస్పీ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ప్రయాణించే మార్గాలను ముందుగానే పరిశీలించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, రహదారుల వెంట అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కాన్వాయ్ వెళ్లే సమయాల్లో ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై కూడా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. విఐపీ, వివిఐపీ వాహనాలతో పాటు ప్రజల వాహనాల పార్కింగ్ ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. పార్కింగ్ ప్రాంతాల్లో ఎక్కడా రద్దీ నెలకొనకుండా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సభా ప్రాంగణంలోని ప్రవేశ ద్వారాల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. పర్యటన సందర్భంగా పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, ట్రాఫిక్ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రతి విభాగం తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. భద్రతా ఏర్పాట్ల అమలులో అప్రమత్తతతో వ్యవహరించి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

పి వెంగనపల్లి వైసిపి నాయకుడు భాస్కర్ రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

వైసిపి నాయకుడు భాస్కర్‌రెడ్డికి పరామర్శ

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి..

యాడికి (తెలుగోడు), మే 13 :

యాడికి మండల పరిధిలోని పి.వెంగన్నపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టె విజయ భాస్కర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. ఇటీవల కర్నూలులో గుండె శస్త్ర చికిత్స చేసుకొని అనంతపురం నగరంలోని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం భాస్కర్ రెడ్డిని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరూరు బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సహాయం చేస్తున్న మౌలాలి, మోహన్ రెడ్డి, గొల్ల పెద్దయ్య

షార్ట్ సర్క్యూట్ బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

యాడికి (తెలుగోడు), మే 13 :

యాడికి వ అంకాలమ్మ వీధిలో ఆదివారం జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఘటనలో నష్టపోయిన బాధిత కుటుంబాలు నరేష్, నాగలక్ష్మిని బుధవారం మాజీ మైనార్టీ నాయకుడు మౌలాలి. రైతు మోహన్ రెడ్డి. గొల్ల పెద్దయ్య దస్తగిరి ఈశ్వరయ్య నాగప్ప పరిమర్శించారు. ఆ కుటుంబానికి అండగా బియ్యం ప్యాకెట్లతోపాటు నిత్యావసర వస్తువులు, దుస్తులు, నగదు అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించి న్యాయం చేయాలని మండల అధికారులను కోరారు.

కుదరకోట వద్ద పంపు స్టోరేజ్ ప్రాజెక్టు క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించి చర్చిస్తున్న ఫారెస్ట్. మైన్స్. రెవెన్యూ అధికారులు

పంప్డ్ స్టోరేజ్‌కు భూమి పరిశీలన

యాడికి (తెలుగోడు), మే 13 :

యాడికి మండల పరిధిలోని కమలపాడు. కుందనకోట గ్రామాలలో తలపెట్టనున్న పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు భూమిని బుధవారం ఫారెస్ట్ అధికారులు మధుబాబు. నారప్ప. మైన్స్ అధికారులు పరిశీలించారు. గతంలో ఈ గ్రామాలలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన భూములలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మించ తలపెట్టింది. తొలుత తాసిల్దార్ ప్రతాపరెడ్డితో చర్చించారు, పంపు స్టోరేజ్ ప్రాజెక్టులో ఫారెస్ట్ భూమి ఏమైనా ఉన్నదా జంతువులకు పశువులకు ఎలాంటి ఇబ్బంది ఏమైనా ఉన్నదా తదితర వాటిపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి మధుబాబు. నరప్ప రెవెన్యూ అధికారులు ఆర్ఐ క్రిష్టప్ప. సర్వేర్ మౌలాలి. వీఆర్వో సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నారైల దాతృత్వం

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కి రూ. 4 లక్షల విలువ చేసే పరికరం అందజేత

అనంతపురం రూరల్ (తెలుగోడు), మే 13 :

అమెరికాలో ఉంటున్న శ్రీమతి రాజ్య లక్ష్మి , శంకర్ ప్లాంజేరి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా అమెరికాలో ఉంటున్న శ్రీమతి రాజ్య లక్ష్మి , శంకర్ ప్లాంజేరి దంపతులు అనంతపురం నగరంలోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, యూరాలజీ విభాగానికి రూ. 4 లక్షల విలువ చేసే ఫైబర్‌స్కోప్ యురిటెరో రెనోస్కోప్ పరికరాన్ని అందించారు. బుధవారం ఆసుపత్రిలోని సూపరింటెండెంట్ ఛాంబర్ ఈ పరికరాన్ని సూపరింటెండెంట్ డా. మల్లేశ్వరి, యూరాలజీ విభాగాధిపతి డా. రంగస్వామి నాయక్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డా. విఆర్ గీతాబాల, ఆలంబన జనార్ధన్ సమక్షంలో పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కి రూ. 4 లక్షల విలువ చేసే పరికరం అందజేస్తున్న దృశ్యం

అటవీ శాఖ భూములు దళారులపాలు

సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు ..

ముద్దనూరు (తెలుగోడు), మే 13 :

కొండాపురం మండల పరిధిలో ఎన్ కె కాలువ పరిధిలో ఉన్న అటవీ శాఖ భూములు దళారుల పాలు అవుతున్నాయి కొండాపురం సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఆయన సోషల్ మీడియా ద్వారా తెలిపిన సమాచారం మేరకు వెంకయ్య(చీ,ఖ) కాలువ గ్రామ పరిధిలో ఫారెస్ట్ భూములను సంబంధిత అటవీ శాఖ బీట్ అధికారి కొంతమంది దళారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వారి పరిధిలో ఉన్న భూమిలో ఉన్న చెట్లను జెసిబి లతో పెకలిస్తూ బుక్కులు వ్యాపారం చేసే దళారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు అన్నారు.

తొలకరి వర్షాలకే విత్తనంపై అవగాహన

వ్యవసాయ శాఖ అధికారులు వెంకట రాముడు, మహబూబ్ బాషా..

యాడికి (తెలుగోడు), మే 13 :

యాడికి మండలంలోని నిట్టూరు రైతు సేవ కేంద్రంలో బుధవారం రైతులకు పిఎండిఎస్ తొలకరి వర్షాలకే విత్తనం వేసేందుకు సమాయత్తం కావడం కార్యక్రమంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు హాజరయ్యారు. అధికారులు వెంకట్రాముడు. మహబూబ్ బాషా వివరిస్తూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిఎండిఎస్ ద్వారా రైతులు వర్షం రాకమునుపే ఈ నెలలో 25 రకాల విత్తనాలు బీజామృతం మరియు ఘనజీవామృతం ద్వారా విత్తనం వేసినట్లయితే సంవత్సరం మొత్తం ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఇందు కొరకు ఎక్కువగా వర్షం కూడా అవసరం లేదని తెలియజేశారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ పద్ధతిని పాటించినట్లయితే రైతులకు కొంతమేర ఉపశమనం దొరికే అవకాశం ఉందని అలాగే ప్రకృతిని అధిక ఉష్ణోగ్రతల నుండి కాపాడుకుంటున్నట్లు అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం తర్వాత ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అలాగే రైతు సేవ కేంద్రం సిబ్బందికి పీఎండీఎస్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి ప్రతి గ్రామంలోనూ వీలైనంత ఎక్కువ మంది రైతులతో ఈ పద్ధతి ద్వారా సాగు చేయడానికి రైతులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, గ్రామ వ్యవసాయ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, నిట్టూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

పీఎండీఎస్‌పై అవగాహన కలిగిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు వెంకట రాములు, మహబూబ్ బాషా

పీఎండీఎస్‌పై అవగాహన కలిగిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు వెంకట రాములు, మహబూబ్ బాషా

సాగర్, పెన్నా సిమెంట్స్‌లో మందు గుండు గిడ్డంగుల తనిఖీ

అగ్నిమాపక శాఖ అధికారి మోహన్ బాబు.. తహసిల్దార్ ప్రతాపరెడ్డి..

యాడికి (తెలుగోడు), మే 13 :

యాడికి మండల పరిధిలోని బోయరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న పెన్నా సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారం, గుడిపాడు గ్రామ సమీపంలో ఉన్న సాగర్ సిమెంట్ కర్మాగారంలో బుధవారం మందు గుండు గిడ్డంగులను తహసిల్దార్ ప్రతాపరెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి మోహన్ బాబు తనిఖీ చేశారు. అమోనియం నైట్రేట్, పేలుడు పదార్థాలు ఉంచిన ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత కంపెనీ ప్రతినిధులకు తగు జాగ్రత్తలు, సూచనలు అందించారు. ఆ ప్రదేశాలలో బీడీలు సిగరెట్లు తాగే వారు వెళ్ళరాదని, గనుల్లో పేల్చే సమయంలో ముందస్తు హెచ్చరిక జారీ చేసిన తరవాత పేల్చాలని, పేలుడు పదార్థం తీసుకువెళ్లే వాహనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యాడికి ఎస్సై గోపాల్, పోలీసు సిబ్బంది సాగర్. పెన్నా సిమెంట్ కర్మాగారం అధికారులు పాల్గొన్నారు.

సాగర్ సిమెంట్ కర్మాగారంలో పేలుడు పదార్థం గిడ్డంగిని పరిశీలిస్తున్న అధికారులు

సాగర్ సిమెంట్ కర్మాగారంలో పేలుడు పదార్థం గిడ్డంగిని పరిశీలిస్తున్న అధికారులు

పేలుడు పదార్థాలు తరలించే వాహనాన్ని తనిఖీ చేస్తున్న తహసిల్దార్ ప్రతాపరెడ్డి. అగ్నిమాపక శాఖ అధికారి మోహన్ బాబు

విద్యతోనే జీవన వికాసం

డి హీరేహాల్ (తెలుగోడు), మే 13 :

విద్య ద్వారానే వ్యక్తిత్వ వికాసం సాధ్యం అవుతుందని అంగన్వాడి కార్యకర్త పి భాగ్యవతి బాయి పేర్కొన్నారు. బుధవారం డి హీరేహాల్ గ్రామంలోని ఏడవ అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం ప్రోగ్రాం అంగన్వాడి టీచర్ పి భాగ్యవతి బాయి అధ్యక్షతన జరిగింది. వేసవి శిక్షణ తరగతు లో భాగంగా ఈ ప్రోగ్రాం లో 11 నుంచి 18 సంవత్సరాల మధ్యగల బాలబాలికలకు విద్య ఆరోగ్య నైపుణ్యత వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త పి భాగ్యవతి బాయి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్య దశ నుండే నాణ్యమైన విద్య సంస్కారం అందిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ఆమె అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారం ఫ్రీ స్కూల్ విద్యా కార్యక్రమాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పిల్లలను ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి పంపించి విద్య పట్ల ఆసక్తి పెంపొందించాలని ఆమె కోరారు. యుక్త వయసులో ఉన్న విద్యార్థిని విద్యార్థులు తమ విద్య ఆరోగ్య పట్ల మక్కువ చూపితే మీ భవిష్యత్తు బంగారు బాట వేయడానికి అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో బాల్య వివాహాలు చేసుకోవడం వలన వాటి నుండి వచ్చే ఆరోగ్య సమస్యలు జీవిత భవిష్యత్తు అర్ధాంతంగా ఆగిపోయే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. బాల్య వివాహాలను అరికడితే పిల్లల భవిష్యత్తు రాచ బాటగా ఎదిగే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఎం ఎల్ హెచ్ పి జోహారి ఆరోగ్య కార్యకర్త రేఖ ఆశా వర్కర్ పద్మావతి తోపాటు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్య ఆరోగ్య పట్ల బాలబాలికలకు అవగాహన కల్పిస్తున్న అంగన్వాడి కార్యకర్త భాగ్యమతి బాయి

సమష్టి కృషితో మహానాడు విజయవంతం చేద్దాం

మహానాడు సన్నాహక సమావేశం .. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ..

నెల్లూరు (తెలుగోడు ప్రతినిధి), మే 13 :

నెల్లూరులో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ మహానాడును పార్టీ నాయకులు కార్యకర్తలు అందరి సమన్వయంతో విజయవంతం చేద్దామని నెల్లూరు పార్లమెంటు సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొడవలూరు మండలం ఇఫ్కో కిసాన్ సెజ్ లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన మహానాడు సన్నాహక కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సమిష్టి కృషితో మహానాడు ను అత్యంత వైభవంగా పండుగలా నిర్వహించుకుందామన్నారు. మంత్రులు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో మహానాడును అత్యంత వైభవంగా నిర్వహించుకునేందుకు సమాయత్తం కావాలని వారు కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

మాట్లాడుతున్న జిలా కలెక్టర్ హిమాన్షు శుక్లా

19న జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

కలెక్టర్ హిమాన్షు శుక్లా..

నెల్లూరు (తెలుగోడు ప్రతినిధి), మే 13 :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తుమ్మలపెంట పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపైబుధవారం కలెక్టర్ జిల్లాస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19న కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించే "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఇక్కడ నుంచి మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు ఆర్థికసహాయం నగదును జమ చేస్తారని చెప్పారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖలఅధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్సూచించారు. తుమ్మలపెంట వద్ద హెలీప్యాడ్, బహిరంగ సభ, పార్కింగ్, మంచినీట ®సౌకర్యం మొదలైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎం బహిరంగ సభ ప్రదేశా లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు

సీఎం సహాయ నిధి లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను బాధితునికి అందజేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సాయం

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాతృత్వం ..

నెల్లూరు (తెలుగోడు ప్రతినిధి), మే 13 :

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు అండగా నిలవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని నెల్లూరు పార్లమెంటు సభ్యుల వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిరూపించి తన దాతృత్వంచాటుకున్నారు . కావలి నియోజకవర్గం దగదర్తి మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన వింజం సుబ్బానాయుడు అనే వ్యక్తి గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితోబాధపడుతున్నారు. ఆర్థికపరిస్థితిఅంతంతమాత్రంగా ఉండటంతో వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆశ్రయించారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎంపీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 5,09,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ను మంజూరు చేయించారు. ఈ సహాయ పత్రాన్ని బాధితుడికి అందజేస్తూ, మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన ఎంపీవేమి రెడ్డిప్రభాకర్రెడ్డికి బాధితుడు సుబ్బానాయుడు, వారి కుటుంబ సభ్యులుకృతజ్ఞతలు తెలియజేశారు.

చికెన్ అంగడిపై సెక్రెటరీకి ఫిర్యాదు

చికెన్ అంగడి పైప్‌లైన్ తొలగించాలి.. న్యాయం చేస్తానని బాధితులకు హామీ..

సంగం (తెలుగోడు), మే 13 :

మండలంలోని అన్నారెడ్డి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని చికెన్ అంగడి పైపులైను తొలగించాలని స్థానిక గ్రామస్తులు పంచాయతీ సెక్రటరీకి ఫిర్యాదు చేశారు. అన్నా రెడ్డిపాలెం గ్రామంలోని సదరన్ ఛానల్ కాలువ గట్టుమీద ఏర్పాటు చేసిన చికెన్ అంగడిని వెంటనే తొలగించాలని తెలిపారు. ఈ షాపుకు సంబంధించి వ్యర్థాలకు. వేస్ట్ నీళ్లు సదరన్ ఛానల్ కాలవలోకి పైప్ లైన్ వదులుతున్నారని తెలిపారు అయితే ఈ పైప్ లైన్ ద్వారా వచ్చే నీరంతా సదరన్ చానల్లో కలవడంతో కాలువ నీరంతా కలుషితమై రోగాలు పాలవుతున్నారని స్థానికులు ఆరోపించారు. ఈ కాలవ కనిగిరి రిజర్వాయర్ వద్ద నుండి మొదలవుతుందని వేల ఎకరాలకు ఆయకట్టుగా ఉన్న ఈ కాలువకు చికెన్ వేస్ట్ నీరు వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నామని తెలుపుతున్నారు అదేవిధంగా అన్నారెడ్డి పాలెం వద్ద ఇక్కడే పశువులు నీళ్లు తాగడం. స్థానిక గ్రామస్తులు గుడ్లలు ఉతుక్కోవడం. జరుగుతుండంతో ఈ వ్యర్థాల నీళ్లు వల్ల అంటు రోగాల బారిన పడుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. చికెన్ అంగడి ఏర్పాటు పట్టా భూముల్లో ఉన్నప్పటికీ చికెన్ వ్యర్థాలు వేస్టులు ఎన్ని సత్రం చానల్లో కలపడం ఎంతవరకు న్యాయమని స్థానికులు ఆరోపిస్తున్నారు వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి పైప్ లైన్ నిర్మాణాన్ని తొలగించాలని కోరారు. వెంటనే పైపులైన్ తొలగించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆందోళన చేస్తున్న రైతులు

పోలీసుల అదుపులో కేబుల్ వైర్ల దొంగ

కేబుల్ వైర్ ఇప్పించాలని స్టేషన్ వద్ద రైతుల ఆందోళన.

అగళి (తెలుగోడు), మే 13 :

మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామానికి చెందిన సన్నీరప్ప చెందిన మోటర్ కేబుల్ వైర్ 300 మీటర్లు ఎత్తుకెళుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని రైతులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.ఈ వ్యక్తి ద్వారా మండల పరిధిలోని రైతుల వ్యవసాయ మోటర్ కేబుల్ వైర్ దొంగల కోసం గాలిస్తున్నట్లు తెలిసింది.విషయం తెలుసుకున్న మండలం లోని రైతులు స్టేషన్ వద్దకు చేరి మా కేబుల్ వైర్లు కూడా చోరికి గురైనాయని పోలీసు స్టేషన్లో ఇదివరకే ఫిర్యాదు చేశామని తమకు సంబంధించిన కేబుల్ వైర్ ను రికవరీ చేసి ఇవ్వాలని ఆందోళన చేపట్టారు.

వీరాపురంలో బోరు ద్వారా ప్రజలకు నీళ్లను అందిస్తున్న మండల కన్వీనర్ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి నాగరాజు

వీరాపురంలో తాగునీటి సమస్య పరిష్కారం

అమరాపురం (తెలుగోడు), మే 13 :

అమరాపురం పంచాయతీ వీరాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ఎమ్మెస్ మీరాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,ఆదేశాలతో నూతనంగా బోర్ వేయించి నీటి సమస్య పరిష్కరించారు. బోర్‌లో సమృద్ధిగా నీళ్లు పడ్డాయి. మోటర్ దింపి వీరాపురం గ్రామస్తుల దాహార్తిని తీర్చడం జరిగింది. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఈ. కృష్ణమూర్తి, జనరల్ సెక్రెటరీ నాగరాజు అమరాపురం మండల్ ఈ. ఓ ఆర్. డి. ప్రసాద్, పంచాయితీ సెక్రెటరీ యోగానంద, కోకన్వీనర్ చెన్నప్ప మద్దనకుంట రఘు మద్దనకుంట మాజీ సర్పంచ్ శకునప్ప తమ్మడేపల్లి పంచాయతీ కన్వీనర్ నాగరాజు వీరాపురం సీనియర్ నాయకులు రఘు, డీలర్ రమేష్ ,దేవరాజ్, శివన్న, తిప్పేస్వామి వీరాపురం గ్రామస్తులు ఈ కార్యక్రమానికి హాజరై వారు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

తాగునీటి బోర్ వద్ద పూజలు నిర్వహిస్తున్న మండల కన్వీనర్ కృష్ణమూర్తి , ప్రధాన కార్యదర్శి నాగరాజు

మంత్రి నారా లోకేష్ పర్యటనకు భారీ ఏర్పాట్లు

టీడీపీ శ్రేణులతో పసుపు వర్ణంగా మారిన బత్తలపల్లి.. ఆర్డీటీ ఆసుపత్రి సందర్శన నేపథ్యంలో నియోజకవర్గమంతా ఉత్సవ వాతావరణం.. ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ..

బత్తలపల్లి (తెలుగోడు), మే 13 :

ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నేడు బత్తలపల్లి పర్యటనకు రానున్న నేపథ్యంలో బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి రాజకీయ సందడితో పసుపు వర్ణ శోభను సంతరించుకుంది. టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేపట్టి ప్రాంతాన్ని పండుగ వాతావరణంగా మార్చాయి.మంత్రి నారా లోకేష్ నేడు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పుట్టపర్తి చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బత్తలపల్లికి చేరుకోనున్నారు. ఈ పర్యటనలో ముఖ్యంగా ఆయన ప్రఖ్యాత ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శించనున్నారు.ఈ సందర్భంగా ధర్మవరం నుంచి బత్తలపల్లి వరకు ప్రధాన రహదారులన్నీ టీడీపీ జెండాలు, ఫ్లెక్సీలతో, పసుపు వర్ణంలో మారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆర్డీటీ సంస్థకు సంబంధించిన ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ విషయంలో కేంద్ర స్థాయిలో చొరవ తీసుకుని కీలక పాత్ర పోషించారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నిర్ణయంతో పేదలకు అందుతున్న వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు.ఈ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. కార్యకర్తల భారీ రాకను దృష్టిలో ఉంచుకుని మంచినీరు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పరిటాల శ్రీరామ్

భారీగా తరలిరావాలని పరిటాల శ్రీరామ్ పిలుపు...

ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ, ఆర్డీటీ సేవలు కొనసాగేందుకు సహకరించిన నాయకుడికి కృతజ్ఞతలు తెలిపే సమయం ఇది అని పేర్కొన్నారు. ఆయనకు స్వాగతం పలికేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా జెండాలతో పసుపుమయమైన రోడ్లు

ఎస్సై రంగడుయాదవ్‌ని సన్మానించిన నాయకులు

ఎస్ఐ రంగడు యాదవ్‌కు ఘన సన్మానం

మండల టడిపి నాయకులు..

అగళి (తెలుగోడు), మే 13 :

స్థానిక ఎస్సై రంగడు యాదవ్‌ను మండల టిడిపి నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రంగడు యాదవ్ విధుల నిర్వహణలో భాగంగా బందోబస్తు వెళుతున్న సందర్భంలో ఇంతవరకు కలవని నాయకులు బుధవారం ఎస్ఐని పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.శాంతిభద్రతల విషయం లో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ ఐ విన్నవించారు.ఈ కార్యక్రమం లో జడ్పిటిసి ఉమేష్,కన్వీనర్ తిప్పేస్వామి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచప్ప యాదవ్,సింగల్ విండో అధ్యక్షుడు కుమారస్వామి,మాజీ ఎంపీపీ బసవరాజు, యువ నాయకుడు భూతరాజు,తదితరులు పాల్గొన్నారు.

రూపేంద్ర జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు

వృద్ధాశ్రమంలో అన్నదానం.. శ్రీశైలంలోనూ సేవా కార్యక్రమాలు..

ముదిగుబ్బ (తెలుగోడు), మే 13 :

ముదిగుబ్బ మండలం మలకవేముల గ్రామానికి చెందిన యువకుడు బండి రూపేంద్ర జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు భావోద్వేగ వాతావరణంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మడుగూరు మండలం గాజులపల్లి సమీపంలోని శ్రీ మాతృ వృద్ధాశ్రమంలో బుధవారం రూపేంద్ర తొలి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గత సంవత్సరం ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన రూపేంద్ర స్మారకార్థం ఆయన తండ్రి బండి మల్లికార్జున ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనాలు వడ్డించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అలాగే పండ్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రూపేంద్ర చిన్న వయసులోనే అందరితో ఆప్యాయంగా కలిసిమెలిసి ఉండే మంచి మనసున్న యువకుడని గుర్తు చేసుకున్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండేవాడని తెలిపారు. వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ... మరణించిన వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. యువతలో సేవాభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తినిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో రూపేంద్ర తల్లి బండి నాగేశ్వరి, చెల్లెలు ధనుష్క, కుటుంబ సభ్యులు కాంతమ్మ, లక్ష్మీనారాయణ, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం రూపేంద్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అదేవిధంగా శ్రీశైలంలో కూడా రూపేంద్ర పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. యువకుడి అకాల మరణం కుటుంబానికి తీరని లోటని, అయితే ఆయన జ్ఞాపకార్థం కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న బండి మల్లికార్జున కుటుంబ సభ్యులు

సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న బండి మల్లికార్జున కుటుంబ సభ్యులు

బత్తలపల్లిలో ఒంటి కాలిపై నిరసన తెలుపుతున్న సత్యసాయి కార్మికులు

ఒంటికాలుపై సత్యసాయి కార్మికుల నిరసన

బత్తలపల్లి (తెలుగోడు), మే 13 :

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శ్రీసత్యసాయి వాటర్ సరఫరా కార్మికులు ఒంటికాలుపై నిల్చుకొని, అర్ధనగ్న ప్రదర్శనతో ఆకులు తింటూ వినూత్నరీతిలో నిరసన చేపట్టారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని సత్యసాయి ఓవర్హెడ్ ట్యాంకు వద్ద, అప్పరాచెరువు పంపుహౌస్ వద్ద కార్మికులు చేపట్టిన నిరవధిక నిరసన కార్యక్రమం తొమ్మిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ప్రజల దాహం తీరుస్తున్న పథకానికి ఏదో చేతులు దులుపుకునేవిధంగా కాకుండా బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తమకు గత ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. జెడ్పీలో విలీనం చేయవద్దని కోరుతున్నామన్నారు. సమస్యలను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా తీర్చకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో సమ్మె చేయాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి, తాడిమర్రి, అప్పరాచెరువుకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ బృందం చీనీతోటల పరిశీలన

పొలుసు పురుగు నివారణపై రైతలన్నలకు కీలక సూచనలు..

బత్తలపల్లి (తెలుగోడు), మే 13 :

ధర్మవరం నియోజకవర్గంలో విజయవాడకు చెందిన కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ బృందం బుధవారం బత్తలపల్లి, తాడిమర్రి, ధర్మవరం మండలాల్లో పర్యటించి రైతన్నలు సాగుచేసిన చీనీ తోటలను పరిశీలించారు. అనంతరం రైతన్నలతో మాట్లాడి పంట పరిస్థితులను తెలుసుకున్నారు.బత్తలపల్లి మండలంలోని సంజీవపురం, తాడిమర్రి మండలంలోని శివంపల్లి, మేడిమాకులపల్లి, ఎం.అగ్రహారం, ధర్మవరం మండలంలోని గోట్లూరు గ్రామాల్లో తోటలను పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ ఎం.పి. గోస్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ కె.వి. చౌదరి, సస్యరక్షణ అధికారి పి. మను రైతులకు పలు సూచనలు చేశారు. చీనీ తోటల్లో పొలుసు పురుగు వేగంగా వ్యాపిస్తోందని, దీనివల్ల ఆకులు, కొమ్మలు దెబ్బతిని దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు వివరించారు. పంటను రక్షించేందుకు ముందస్తు చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు.పురుగు తొలి దశలో ఉంటే లీటరు నీటికి రెండు ఎంఎల్ వేపనూనె కలిపి పిచికారి చేయాలని తెలిపారు. తర్వాతి దశలో ఇమిడాక్లోప్రైడ్ 0.5 ఎంఎల్ లేదా తయోమేతోక్సం 0.3 గ్రాములు లేదా డైమీతోయేట్ రెండు ఎంఎల్ మందులను మినరల్ ఆయిల్ పది ఎంఎల్‌తో కలిపి కాండం, కొమ్మలు పూర్తిగా తడిచేలా పిచికారి చేయాలని సూచించారు. పురుగు ఉధృతి అధికంగా ఉంటే బూప్రోఫెజిన్ 0.8 ఎంఎల్‌ను మినరల్ ఆయిల్‌తో కలిపి పిచికారి చేస్తే సమర్థవంతమైన నియంత్రణ సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.తోటల్లో ఎండిపోయిన కొమ్మలను వెంటనే తొలగించడం, తోటలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పురుగు వ్యాప్తిని తగ్గించవచ్చని తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉంటే పంటను కాపాడుకోవచ్చని సూచించారు. ధర్మవరం ఉద్యాన అధికారిణి అమరేశ్వరి ఉద్యానశాఖ తరపున రైతులకు అందిస్తున్న సాంకేతిక సహకారం గురించి వివరించారు. రైతులు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు గౌతమి, ప్రవల్లిక, ఆశ, చరత్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

చీనీ తోటలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న అధికారులు

శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కార్యకర్తలు

శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రం ప్రారంభం

రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ..

అమరాపురం (తెలుగోడు), మే 13 :

మండలకేంద్రమైన అమరాపురంలో తమ్మడేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కె.సిద్దేశ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ రైతు సేవకేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్ లక్ష్మీ నారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు సిద్దేశ్ కుమార్ ఒక రైతు బిడ్డగా రైతులకు అన్నివిధాలుగా మెరుగైన సేవలు అందించాలన్న ధ్యేయంతో తన కుమారుడు గణేష్ కుమార్ తో రైతు సేవా కేంద్రంను ప్రారంభించడం హర్షించదగ్గ విషయమన్నారు.ఏదిఏమైనను అమరాపురంలో నూతనంగా ప్రారంభమైన శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రంను మన రైతులందరు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరించాల్సిందిగా చైర్మన్ కోరారు.వారి వెంట అమరాపురం మాజీ ఎంపీపీ శ్రీమతి మీనాక్షి రామిరెడ్డ,హిందూపురం పార్లమెంట్ కుంచిటి వక్కలిగా అధ్యక్షుడు బిఎల్ఆర్ బ్రిక్స్ యజమాని వీర క్యాతరాయ,పుల్లీ కుంట జయరామప్ప, మడకశి కుంచిటి వక్కలిగా సంఘం నాయకులు నరసే గౌడ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రం అభివృద్ధికి సహకరించండి

అమరాపురం (తెలుగోడు), మే 13 :

అమరాపురంలో ని వైఎస్ఆర్ సర్కిల్ శిర రోడ్డులో నూతనంగా ఏర్పాటు చెసిన శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రంను అభివృద్ధికి ప్రతి ఒక్క రైతులు సహకరించాచాలని మాజీ ఎమ్మెల్యేలు వైటి ప్రభాకర్ రెడ్డి, కరికెర సుధాకర్, మద్దన కుంట ఈరన్న, వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతారాజు తెలిపారు. బుధవారం రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవ ప్రత్యేక పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరాపురం మండలం,తమ్మడేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కె.సిద్దేష్ కుమార్ తనయుడు గణేష్ కుమార్ ఈ ప్రాంత రైతులకు మెరుగైన సేవలు అందించాలన్న తపనతో రైతు సేవాకేంద్రశీను ప్రారంభించడం హర్షించదగ్గ విషయమన్నారు.కావున ప్రతి ఒక్క రైతులు కూడా ఆదరించి ఆశీర్వదిశీచాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి,ప్రజాప్రతినిధులు,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర వైయస్సార్ సి.పి. ఉపాధ్యక్షులు హల్కూర్ కాంతా రాజు ,మాజీ ఎమ్మెల్యే మద్దన కుంట ఈరన్న

శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్

మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి ఇంటికి వెళ్లిన రాష్ట్ర కుంచిటి ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

కరెంట్ మోటర్ బిగించకపోవడంతో అలంకారప్రాయంగా మిగిపోయిన బోరు

అలంకారప్రాయంగా ఉన్న బోరు

బోర్ వేశారు....కరెంట్ మోటర్ బిగించడం మరిచారు..
తాగునీటికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు..

పెద్దకడబూరు (తెలుగోడు), మే 13 :
పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో బీసీ కాలనీవాసులతో పాటు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత ఐదు నెలల క్రితం బోర్ వేయించిన అధికారులు, కరెంట్ మోటర్ ను బిగించడం మరచిపోయారు. దీంతో గ్రామ ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. బీసీ కాలనీలోని దేవుళ్ళు పట్టే తాత ఇంటికి సమీపంలో తాగునీటి కోసం బోర్ వేయించారు. అయితే ఐదు నెలలు కావస్తున్నా కరెంట్ మోటర్ బిగించకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో తాగునీటి కోసం వేసిన బోర్ అలంకారప్రాయంగా మిగిలిపోయింది. బీసీ కాలనీవాసులు బోర్ కు కరెంట్ మోటర్ బిగించి తమకు తాగునీటి కష్టాలు తీర్చాలని సంబంధిత అధికారులను పలు మార్లు మొరపెట్టుకున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారు. దీంతో వేసవిలో గుక్కెడు మంచినీళ్ళ కోసం ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే బోర్ కు కరెంట్ మోటర్ బిగించి గ్రామంలోని మినీ ట్యాంకులకు నీటిని సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏపీఆర్ జెసికి దుద్ది విద్యార్థుల ఎంపిక

కోసిగి (తెలుగోడు), మే 13 :
కోసిగి మండల పరిధిలోని దుద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఇంటర్మీడియట్లో ఏపీఆర్ జేసీ ప్రవేశ పరీక్షల్లో మంచి మార్కులతో ర్యాంక్లు సాధించారని ఆ పాఠశాల హెచ్ఎం అయ్యస్వామి, ఉపాధ్యాయుడు నారాయణ లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఏపీఆర్ జేసీ ఎంట్రెన్ సీఈసీ గ్రూప్లో కె. తాయన్న 202 ర్యాంక్, సి. గణేష్ 246 వ ర్యాంక్, టి. నాగరాజు 491వ ర్యాంక్, మల్లికార్జున 714వ ర్యాంక్ స్థాంచినట్లు తెలిపారు. దుద్ది పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష వ్రాయగా అందులో నలుగురు విద్యార్థులు సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన విద్యార్థినులను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

ఏపీ ఆర్జెసిలో ర్యాకులు సాధించిన దుద్ది విద్యార్థులు

హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందితుల అరెస్టు

ఎస్ఐ మారుతి..

పెద్దకడబూరు (తెలుగోడు), మే 13 :
పెద్దకడబూరు మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన మల్లికార్జున, అతని కుటుంబంపై పాత కక్షల నేపథ్యంలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులు ఉచ్చప్ప, పెద్ద గంగన్న, చిన్న గంగన్న, కుంటి ఈరన్న, పెద్ద అళ్లప్ప, చిన్న అళ్లప్పలను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మారుతి విలేకరులకు తెలిపారు. మే 11 రాత్రి మల్లికార్జున తన కుటుంబ సభ్యులతో ఇంట్లో ఉండగా అదే గ్రామానికి చెందిన ఆరుగురు నిందితులు ఇంటికి వచ్చి దాడికి పాల్పడ్డారన్నారు. ఈ సందర్భంగా ప్రధాన నిందితుడు ఉచ్చప్ప ఫిర్యాదిదారిపై రాయి విసిరి, టవల్తో మెడ బిగించి హత్యకు యత్నించినట్లు పేర్కొన్నారు. మరో ముగ్గురు నిందితులు చేతులు, కాళ్లు పట్టుకుని సహకరించగా, మిగిలిన ఇద్దరు మల్లికార్జున భార్య నింగమ్మ, తమ్ముడు తిమ్మప్పలపై దాడి చేసినట్లు వెల్లడించారు. అంతేకాకుండా దాడి సమయంలో కారంపొడి చల్లి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలిపారు. ప్రాణభయంతో బాధిత కుటుంబం పొలాల్లో తలదాచుకుని, అనంతరం మే 12 రాత్రి 8 గంటలకు పెద్దకడుబూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసులో నిందితులుగా ఉన్న ఆరుగురిని బుధవారం తారాపురం బస్టాండ్ సమీపంలో అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ మారుతి వెల్లడించారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ మారుతి



నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నరవ శశిరేఖ

టీడీపీ యువనేత చంద్రశేఖర్ నూతన గృహ ప్రవేశ వేడుకలు

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తిక్కారెడ్డి..
టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ..

పెద్దకడబూరు (తెలుగోడు), మే 13 :
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామానికి చెందిన టీడీపీ యువనేత చాకలి చంద్రశేఖర్ నూతన గృహ ప్రవేశ వేడుక బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తిక్కారెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నూతన గృహ యజమాని చాకలి చంద్రశేఖర్కు కుటుంబ సమేతంగా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ఆయన కుటుంబం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చంద్రశేఖర్ తండ్రి చాకలి రమేష్ టీడీపీ పార్టీకి విశేష సేవలందించారని గుర్తు చేశారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తిక్కారెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమాని చంద్రశేఖర్, తిక్కారెడ్డి మరియు నరవ శశిరేఖలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సిద్దప్ప గౌడ్, వీరేష్ గౌడ్, సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ, మాజీ ఎంపీటీసీ ఈరన్న, టీడీపీ నాయకులు మాల శివ, మాల రవి, కందనాతి మహదేవ, బద్రి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ యువనేత చంద్రశేఖర్ నూతన గృహాన్ని ప్రారంభిస్తున్న టీడీపీ రాష్ట్ర నేత తిక్కారెడ్డి

నూతన గృహ యజమాని చాకలి చంద్రశేఖర్కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నేత తిక్కారెడ్డి
చిన్నతుంబళం గ్రామ టీడీపీ నాయకులతో టీడీపీ రాష్ట్ర నేత తిక్కారెడ్డి

పురుగుల మందు తాగి
ఆత్మహత్య చేసుకున్న అశోక్

బిడ్డ మృతిని జీర్ణించుకోలేక తండ్రి ఆత్మహత్య

కోసిగి (తెలుగోడు), మే 13 :
ఉన్న ఒక్కగాన ఒక్క బిడ్డా అనారోగ్యంతో మృతి చెందడాన్ని జీర్ణించుకోలేని తండ్రి మనోవేదనకు గురై ,మద్యానికి బానిసగా మారి అప్పుల పాలై పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కోసిగిలో చోటుచేసుకుంది. కోసిగి గ్రామంలోని కొండనగేరి వీధికి చెందిన మంగలి అశోక్ (32) కు భార్య ఒక కుమార్తె ఉన్నారు. ఉన్న కుమార్తె పుట్టుకతోనే వికలాంగురాలు. కుమార్తె చికిత్స నిమిత్తం కుటుంబం అప్పులు చేయవలసి వచ్చినది. అనంతరం కుమార్తె ఆరోగ్య సమస్యలతో సుమారు 10 నెలల క్రితం మరణించగా, ఆ ఘటనతో అశోక్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. అదే సమయంలో మద్యం సేవించడం అలవాటు చేసుకొని, చేసిన అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో తరచూ బాధపడుతూ ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు.
ఈ క్రమంలో గత నెల 24 తేదీన కోసిగి ఆర్ టి సి బస్టాండ్ సమీపంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం కు పాల్పడగా అశోక్‌ను కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించి నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కోసిగిలో విషాదఛాయలు అలుముకున్నాయి . ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కోసిగి ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు

జక్కంపూడి రాజాకి ఘన స్వాగతం
పలుకుతున్న వైకాపా నేతలు

వైకాపా యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజాకి ఘన స్వాగతం

ఎమ్మిగనూరు (తెలుగోడు), మే 13 :
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు నగర యువజన విభాగం అధ్యక్షుడు బాలుపై త్రీ టౌన్ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం, వేధింపులకు గురిచేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కర్నూలు నగరానికి విచ్చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా గారికి ఓర్వకల్లులోని విమానాశ్రయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా యువజన విభాగ అధ్యక్షులు శ్రీ ఎద్దుల శివారెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్ ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువజన నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

జక్కంపూడి రాజాకి ఘన స్వాగతం
పలుకుతున్న వైకాపా నేతలు

ఘనంగా పెండేకంటి ఆంజనేయ స్వామి

ఆలయ ప్రారంభోత్సవం

కోసిగి (తెలుగోడు), మే 13 :
కోసిగిలోని రంగప్ప గట్టు సమీపంలో పెండేకల్లు కులబాంధవుల ఆరాధ్య దైవమైన శ్రీ పెండేకంటి ఆంజనేయ స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మూడు రోజులుగా మేళిగనూరు పీఠాధిపతి చన్న వీర శివచార్యుల నేతృత్వంలో శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చరణాల మధ్య డప్పువాయిధ్యాలతో నిష్టతో హోమాలు, విశేష పూజలు చేశారు. బుధవారం వేకువ జామున నుంచి ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట. ప్రాణ ప్రతిష్ట చేపట్టారు. అనంతరం ఆలయ గోపుర కలశ స్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు భక్తుల మధ్య కడు వైభంగా చేపట్టారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. వారిని ఆలయ కమిటీ పెద్దలు ఎంపీపీ ఈరన్న ఆధ్వర్యంలో కులబాంధవులు ఆలయ మరాధ్యలతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. ఆలయ అర్చకులు స్వామి వారి మహా మంగళ హారతులు. ఫల, పుష్పాలు అందజేసి ఆశీర్వదవచనాలు'గావించారు. అనంతరం ఆలయకమిటీ సభ్యులు శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. . . అనంతరం భక్తాదులందరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నాడుగేని నరసింహులు, నాడుగేని నాగరాజు, బసిరెడ్డి, మాజీ ఎంపీపీ భీమక్క, మాజీ జడ్పీటీసీ మంగమ్మ, ప్రవీణ్కుమార్, బిణిగేని ప్రతాప్, నరసింహులు, దొడ్డి నరసన్న, ఆకాష్ రెడ్డి, వెంకటేష్, లోకారెడ్డి, కులబాంధవులు పాల్గొన్నారు.

నూతన ఆలయం ప్రారంభించిన దృశ్యం

నూతన దేవాలయం ప్రారంభోత్సవంలో
పాల్గొన్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

కౌతాళంలో ఫర్టిలైజర్ దుకాణం ప్రారంభం

పెద్దకడబూరు (తెలుగోడు), మే 13 :
కౌతాళంలో పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ జాము మూకయ్య, జెడ్పీటీసీ రాజేశ్వరి ఆధ్వర్యంలో జాము బ్రదర్స్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ దుకాణాన్ని బుధవారం వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, పెద్దకడబూరు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాము బ్రదర్స్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ దుకాణం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇక్కడి రైతులకు ప్రయోజనకారిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, వైసీపీ వాలెంటీర్ విభాగం తాలూకా అధ్యక్షులు జాము వీరేష్ వీరేష్, వైసీపీ నాయకులు బ్రహ్మయ్య ఆచారి, జాము బ్రదర్స్ అంజినయ్య, కామయ్య, రాముడు, కృష్ణంరాజు, తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన ఫర్టిలైజర్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న
వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి. ఫర్టిలైజర్ దుకాణం ప్రారంభోత్సవానికి హాజరైన వైసీపీ నాయకులు

ఎసిబికి చిక్కిన ఏఈఓ నరసింహులు

మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏసీబీ సోదాలు..
రూ. 30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం..
అడ్డంగా దొరికిన కంప్యూటర్ ఆపరేటర్ మోహన్..
ఏసీబీ డిఎస్పీ సోమన్న..

ఎమ్మిగనూరు (తెలుగోడు), మే 13 :
ఎమ్మిగనూరు పట్టణం లోని అగ్రికల్చర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఎరువుల షాపు యజమాని రంగన్న గౌడ్ నుండి 30 వేలు లంచం తీసుకుంటుండగా ఇద్దరిని ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. కార్యాలయంలో ఏఈఓగా విధులు నిర్వహిస్తున్న నరసింహులు, ప్రయివేటు ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్ మోహన్ లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరి నుండి లంచం డబ్బులు 30 వేలుతో పాటు 72 వేలు అనధికార డబ్బులను సీజ్ చేశారు.పట్టణంలో ని మహాలక్ష్మి ట్రేడర్స్ యజమాని సీడ్స్ విక్రయం కొరకు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. సీడ్స్ లైసెన్ ఇవ్వడానికి 35 వేలు లంచం డిమాండ్ చేయగా 30 వేలు ఇప్పుడు లైసెన్స్ మంజూరయ్యాక 5 వేలు ఇచ్చేలా షాపు యజమనితో అధికారులు బేరం కుదుర్చుకున్నారు.షాపు యజమని చేసిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసిన అధికారులు పక్క ప్రణాళికతో దాడి చేశారు.ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఏసీబీ డిఎస్పీ సోమన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ లు కృష్ణయ్య, రాజు ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎసిబికి చిక్కిన ఏఈఓ నరసింహులు,
కంప్యూటర్ ఆపరేటర్ మోహన్

వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డిఎస్పీ సోమన్న

శ్రీను వైట్లతో శర్వానంద్ మూవీ

టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' కుటుంబ ప్రేక్షకులను అలరించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇటీవల విడుదలైన మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'బైకర్' కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. ఈ విజయాల ఊపుతో శర్వానంద్ ఇప్పుడు వరుసగా విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ నటిస్తున్నారు. 1960ల నాటి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, ఇప్పుడు శర్వానంద్ తన తదుపరి చిత్రాన్ని హాస్య కథా చిత్రాల దర్శకుడు శ్రీను వైట్లతో చేయడానికి సిద్ధమైనట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో శ్రీను వైట్ల మార్క్ కామెడీకి తోడు 'కాలయానం' అనే వైవిధ్యమైన అంశాన్ని జోడిస్తున్నట్లు సమాచారం. హాస్యంతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలు కలిస్తే ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి కలుగుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని సమాచారం. ఇప్పుడు ఈ చిత్రాన్ని నిర్మాత అనిల్ సుంకర తన నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' తర్వాత శర్వానంద్-అనిల్ సుంకర కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి.జులై 2026 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇక హీరోయిన్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర చర్చ సాగుతోంది. తొలుత పూజా హెగ్డే, మమితా బైజు పేర్లు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని హీరోయిన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయి, శర్వానంద్ సరసన నటించేందుకు అంగీకరించినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.ఒకవేళ ఇదే నిజమైతే శర్వానంద్-మానస జోడీ వెండితెరపై కొత్త ఫీల్‌ను తీసుకురావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కథా పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే చిత్రబృందంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.

విడాకులకపై నటి మౌనీ రాయ్ చిరాకు

తన భర్త సూరజ్ నంబియార్‌తో విడిపోతున్నట్టుగా వచ్చిన రూమర్లపై నటి మౌనీరాయ్ స్పందించారు. అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. మౌనీరాయ్, సూరజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో కావడంతో విడిపోతున్నారన్న ప్రచారం జరగ్గా నటి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీరాయ్ కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు, సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా అందుబాటులో లేకపోవడం గమనార్హం. అకౌంట్‌ను డిలీట్ చేసినట్టు సమాచారం. 2022 జనవరిలో సూరజ్ నంబియార్- మౌనీరాయ్ వివాహం జరిగింది. 'నాగిని' సీరియల్‌తో ఆకట్టుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర' తదితర సినిమాల్లో నటించారు. 'కేజీయఫ్ చాప్టర్ 1' (కన్నడ), 'వేదా' (హిందీ) తదితర చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌తో అలరించారు.

రెజ్లింగ్ నేపథ్యంలో పెద్ది మూవీ



ప్రస్తుతం రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా 'పెద్ది' ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా ఓ ఇంటర్వ్యూలో మేకింగ్ విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా కూడా కుస్తీ (రెజ్లింగ్) నేపథ్యంలో సాగుతుంది. దీంతో ఇది బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'దంగల్'ను గుర్తుచేయకుండా ఉండటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు 'దంగల్' సినిమా అస్సలు గుర్తుకు రాకూడదనేది మా టీం ముందున్న అతిపెద్ద సవాలు. అందుకే సెట్ వర్క్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఎక్కడా దంగల్‌ను పోలిన సెట్‌లు వేయలేదు. అలా ఉండకూడదనేదే ప్రధాన ఉద్దేశంగా పని చేశాం. ప్రేక్షకులు ఇదివరకే ఇలాంటి సెట్స్ చూశామనే భావన కలగకుండా ఉండటానికి మేము ఎన్నో ప్రయోగాలు చేశాం. 'పెద్ది'లో కొన్ని కొత్త ఆలోచనలు కూడా చేశాం' అని అవినాశ్ కొల్లా చెప్పారు. తన కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ స్క్రిప్ట్ అని, ఇలాంటి గొప్ప చిత్రానికి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. కథలోని ఎమోషన్‌ను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాను రూ.300 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నారు. మే 18న దీని ట్రైలర్ విడుదల కానుంది. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, దివ్యేందు, జగపతిబాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెరవనున్నట్లు సమాచారం.

బన్నీతో మరోమారు జతకట్టనున్న పూజాహెగ్డే

బుట్టబొమ్మ పూజా హెగ్డే కు అదృష్టం పట్టిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పూజా వరుసగా అరడజను సినిమాలు డిజాస్టర్ అందుకున్నాయి. ఈ లెక్కన పూజా హెగ్డే పేరు కూడా ఎక్కడా వినిపించ కూడదు. కానీ, అదేంటో ఈ చిన్నది వరుస ప్లాపులను అందుకున్నా అవకాశాలు మాత్రం కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. ప్రస్తుతం పూజా చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమె నటించిన జననాయగన్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఇది కాకుండా హిందీలో వరుణ్ ధావన్ సరసన తేరా హో జాన్ సినిమాలో పూజా నటిస్తోంది. ఇందులో అమ్మడి అందాల ఆరబోత చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇక ఇప్పుడు పూజా మరో లక్కీ ఛాన్స్ ని పట్టేసిందని సమాచారం. అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ నటిస్తోన్న రాకా శరవేగంగా షూటింగ్ జరుపుకొంటుంది. దీని తరువాత బన్నీ, మరో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేయనున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో బన్నీకి జోడిగా పూజా హెగ్డే పేరును అనుకుంటున్నారట. ఇప్పటికే బన్నీతో దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో లాంటి సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఈ జంట రొమాన్స్ చేయనున్నారు. త్వరలోనే లోకేష్ .. పూజాను అధికారికంగా సినిమాలోకి ఆహ్వానించనున్నాడట. అయితే పూజా అదృష్టం బానే ఉన్నా.. మార్కెట్ పరంగా బన్నీకి రిస్క్ అని కొందరు చెప్పుకొస్తున్నారు.

నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ మృతి

కన్నడ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ (47) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దిలీప్ రాజ్ మృతితో శాండల్‌వుడ్ దిగ్భ్రాంతికి గురైంది. ఈ వార్త తెలుసుకున్న 'కాంతార' నటుడు రిషబ్ శెట్టి సోషల్ మీడియా వేదికగా దిలీప్ రాజ్‌కు నివాళులు అర్పించారు. 'ఒక మంచి నటుడు, దర్శకుడు, నిర్మాత.. అన్నింటికీ మించి ఒక అద్భుతమైన మనిషి. మనం కలిసిన సందర్భాలు తక్కువైనా, మీ వ్యక్తిత్వం నా గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ రిషబ్ శెట్టి ఎమోషనల్ పోస్ట్ చేశారు.దిలీప్ రాజ్ కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కూడా కన్నడ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పునీత్ రాజ్‌కుమార్ నటించిన 'మిలనా' చిత్రంలో ఆయన పోషించిన ప్రతినాయకుడి పాత్ర ఆయన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచింది. 'యు-టర్న్', 'బాయ్‌ఫ్రెండ్' వంటి పలు విజయవంతమైన సినిమాలతో పాటు 'హిట్లర్ కళ్యాణ' వంటి పాపులర్ సీరియల్స్‌లోనూ ఆయన నటించారు. ఆయన మృతి పట్ల కన్నడ సినీ ప్రముఖులు మరియు అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.